# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 50 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 50 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur











# పెన్ పవర్

11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 50 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 50 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## 2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్...

# వెలిగిపోయిన స్కై టవర్

- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- వర్షం కురుస్తున్నా స్కై టవర్ నుంచి బాణసంచా కాల్పులు
- అందరికంటే ముందు కొత్త ఏడాదిని చూసిన కిరిబాటి దీవి
- న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో పలుచోట్ల రద్దయిన వేడుకలు



వివరాలు 7లో..

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

### ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ



- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్ఐఆర్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం,

వివరాలు 7లో..



## లోకేశ్ మార్క్

### విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

వివరాలు 7లో..

# "ఏ ఫర్ ఆంధ్రా"...

## 'మనీకంట్రోల్' ఇదే చెబుతోంది

- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జెడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' (ూా–్గ) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' (ూా) అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' (ూా టశీతీ ాూఅస్త్రతీఖ) అని నామకరణం చేయడం విశేషం.

దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (×అఎఖు'ం అవష్ వఎష్ట ఝతీశ్రీఱఅస్త్ర) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొన్నట్లు సమాచారం. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

## ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన కిరిబాటి

- కిరిబాటిలో గ్రాండ్‌గా 2026కు వెల్కమ్
- పసిఫిక్ దేశమైన కిరిబాటిలో మొదలైన న్యూ ఇయర్ వేడుకలు
- కిరితిమతి దీవికే క్రిస్మస్ ఐలాండ్ అని పేరు
- కిరితిమతిలో అడుగుపెట్టిన 2026




వివరాలు 7లో..





ఈ కొత్త సంవత్సరం మీ కలలన్నింటినీ నిజం చేయాలని కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026

Happy New Year 2026


### ఒకే లాంచర్ నుంచి రెండు 'ప్రళయ్' క్షిపణులు...

## ప్రయోగం విజయవంతం

- భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం 'ప్రళయ్'
- వరుసగా రెండు మిస్సైల్స్ పరీక్ష విజయవంతం
- 150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా
- డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు



వివరాలు 7లో..



## 2025లో ఏసీబీ దూకుడు

### 199 కేసులు, 273 మంది అరెస్ట్

- 2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు
- మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు
- అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు
- ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ
- ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు


వివరాలు 7లో..

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

- ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్
- భద్రతా బఫర్ జోన్ విస్తరించే దిశగా ఆదేశాలుమ
- ముందుకు సాగుతున్న రష్యా బలగాలు

పెన్ పవర్ డెస్క్:కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది.

వివరాలు 7లో..



# ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ..

### శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల

వివరాలు 7లో..





పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే ప్రత్యేక జిల్లా ఏర్పాటు

- రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభమైన జిల్లా కలెక్టరేట్ పోలీస్ కార్యాలయాలు
- ఇంచార్జ్ అధికారులుగా అల్లూరి జిల్లా అధికారులే

**రంపచోడవరం, పెన్ పవర్ డిసెంబర్ 31 :–** ఏజెన్సీలోని ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ప్రత్యేక జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా జిల్లా కలెక్టర్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి,రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్.బొజ్జిరెడ్డి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ,రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, మైనార్టీ బోర్డ్ డైరెక్టర్ షేక్ సుభాని ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్, నూతన జాయింట్ కలెక్టర్ యూత్ ట్రైనింగ్ సెంటర్లోని చాంబర్ లలో ముఖ్య అతిథులు ఎస్టి కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి,రంపచోడవరం శాసనసభ్యులు,లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీషదేవి, రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు,రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత జిల్లా కలెక్టర్ వారికి, జాయింట్ కలెక్టర్ ఆహ్వానించి వారి వారి చాంబర్లలలో రిబ్బన్ కట్ చేసి కూర్చోబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం నూతన ఇన్చార్జి కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో వెనుకబడిన ప్రాంతముగా రంపచోడవరం నియోజకవర్గం గుర్తించి 12 మండలాలకు సంబంధించిన ఈ ప్రాంత గిరిజన ప్రజలకు వివిధ రకాలైన సేవలు సకాలంలో అందించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కేంద్రముగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం చింతూరు డివిజన్లలోని గిరిజనులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు రావాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ప్రజలు రావాలంటే చాలా ఇబ్బందులు పడేవారిని ఇకనుండి రంపచోడవరం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వివిధ రకాలైన సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిరిజనులకు మెరుగైన సేవలందించే విధంగా ఈ ప్రత్యేక జిల్లా రాష్ట్ర ప్రభుత్వశీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నూతన జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం వై టి సి, పీఎంఆర్సీ నుండి సేవలందించే విధంగా ఈ రెండు భవనాలను ప్రస్తుతం ఉపయోగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాలు యధావిధిగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ లోని మారుమూల గ్రామాల గిరిజనులకు వివిధ రకాలైన సేవలు అందించే విధంగా కొత్తగా ఏర్పాటైన గుర్తేడు మండలాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాలు పోరాట ఫలితమే రంపచోడవరం నూతన జిల్లా కలెక్టరేట్ ఏర్పడిందని ఆయన తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమానికి ఈ ప్రాంత గిరిజనులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పీఎం జన్మన్ పథకం ద్వారా పివిటిజి అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 1570 సెల్ టవర్లు మంజూరు చేయడం జరిగిందని జులై నెల కల్లా పూర్తి నెట్వర్క్ సేవలు అందుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనుల బాధలు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా నూతన జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు లింక్ రోడ్లు, మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్పందించి పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులు అందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో నీ ప్రజలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించాలని ఆయన తెలిపారు. పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా ఏర్పాటైన జిల్లాను ఈ ప్రాంత ప్రజలందరం కలిసి అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ఈరోజు చరిత్రలో గుర్తుపెట్టుకునే రోజని ఆమె అన్నారు . ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట అయిన తర్వాత రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తెలపగా 2025 సంవత్సరంలోనే పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా ఏర్పాటు చేయడం ప్రపంచంలోనే ఇది గొప్ప చరిత్రని ఆమె అన్నారు. దేశంలోని ఒక నియోజకవర్గానికి ఒక జిల్లా ఏర్పాటు చేయడం ఇదే మొదటి సారి అని ఆమె అన్నారు. మన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ రంపచోడవరం జిల్లా ఏర్పాటు కొరకు ఎంతగానో కృషి చేశారని అందుకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. నూతన జిల్లాకు పక్కా భవనాలు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. నూతన జిల్లా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు అందించే విధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ఈ జిల్లా కేంద్రం నుండి విధులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసులకు అభివృద్ధి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రముగా కొత్త జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాలైన ప్రభుత్వ పథకాలు, వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఈ నూతన జిల్లా కలెక్టర్



కార్యాలయం ద్వారా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు నూతన జిల్లా అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి ఈ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజనులకు ఈ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఏఎస్ఆర్ జిల్లాకు ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిపేందుకు చాలా ప్రయాసపడి వస్తున్నారని ఇకనుండి రంపచోడవరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాలైన సమస్యలు తెలియపరుచుకునే విధంగా ఈ నూతన జిల్లా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. పోలవరం ముంపు బాధితుల ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఇకనుండి ఈ జిల్లా కేంద్రంలోని తెలియజేసుకోవచ్చని ఆమె అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు ఒక ప్లాన్ ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంత గిరిజనుల విన్నపాలను పూర్తిస్థాయిలో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం పోలవరం జిల్లా రంపచోడవరం నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అతికొద్ది పాటి సమయంలోనే ప్రభుత్వ ఉత్తర్వులను పాటించి నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏర్పాట్లను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సుమారు రెండు నెలల్లో గెజిట్ పబ్లికేషన్ రావటం మరికొన్ని కొద్ది రోజుల్లోనే నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ నూతన కొత్త జిల్లా ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని. ఈ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కలిసి నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు. మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గిరిజన సంఘ నాయకులు కంగల శ్రీనివాసరావు, వెదుళ్ళ లచ్చిరెడ్డి ఈ ప్రాంత గిరిజనులకు అభివృద్ధి చేయాలని, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సెటిల్ చేయాలని, మారుమూల గ్రామాలకు రోడ్లు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్లకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ లు మంజూరు చేయాలని ఈప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ప్రాంతలో గిరిజన చట్టాలు పక్కాగా అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. ముందుగా ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేసి ముందుగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రారంభించారు.నూతన జిల్లా ఏర్పాటు అయిన సందర్భంగా ముఖ్య అతిథులకు సాలువాలు కప్పి బొకేలిచ్చి సన్మాన కార్యక్రమం వివిధ గిరిజన సంఘాలు ప్రతినిధులు చేయడం జరిగింది. అదేవిధంగా డిఎడ్ కళాశాల విద్యార్థులతో దింసా నృత్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్,జడ్పిటిసి సభ్యురాలు పండ.వెంకటలక్ష్మి, బేబీ రత్నం అచ్యుత, సర్పంచ్ మంగ బోజ్జయ్య, మండల ఉపాధ్యక్షులు కే బాలకృష్ణ, కూటమి నాయకులు పి శ్రీనివాసరావు, కే.లక్ష్మి, ఎంపీటీసీ వి.లక్ష్మి, సర్పంచ్ చేదల.దేవి ఏపీ ఓ జనరల్ డిఎన్వి రమణ, ఏ డి ఎం & హెచ్ ఓ పి. సరిత, ఈ ఈ ఐ శ్రీనివాసరావు, తాసిల్దార్ పీ బాలాజీ, ఎంపీడీవో ప్రసాద్, ఏఇ. కే.లక్ష్మణ్, పీహెచ్ఓ దేవదానం, డిప్యూటీ తాసిల్దారులు స్వామి, శివ, రవీంద్ర, వివిధ వివిధ గిరిజన సంఘ నాయకులు, అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి,వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం చరిత్రలో చెరగని ముద్ర,
# ముఖ్యమంత్రి చంద్రబాబుది



పోలవరం జిల్లా ఏర్పాటు పై ఆదివాసులు హర్షం

ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 31:** మన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని కూటమి సర్కార్ కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్రయోజనకారిగా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్ కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వంతల రాజేశ్వరి,నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రాష్ట్ర ఎస్టీకమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, చైర్మన్ లోతా లక్ష్మణరావు,మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస రావు, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర,ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగలప్రభ, రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, కంగల పోశమ్మ, మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య,భాస్కర రావు,రమణారెడ్డి, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి, గొర్లె చిన నారాయణ, ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్, ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజు ముందుగా పించన్లు పంపిణీ.

**–మాజీ జెడ్పీటీసి ముత్యాలరామారావు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.31**
రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకం పేదల జీవితాల్లో నిత్య భరోసాగా నిలుస్తుందని,మాజీ జెడ్పీటీసి ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ,తెలిపారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి ముత్యాల రామారావు,మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతీ నెల మొదటి తారీకున పేద ప్రజలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నా యని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ



మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మాజీ జెడ్పీటిసి ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండలకార్యదర్శి,శ్రీరామగిరి దేవస్థాన కమిటీ వైస్ చైర్మన్ బాగుల అంజనరావు,వడ్డిగూడెం శివాలయ కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ,ముత్యాల చంద్రశేఖర్,ఎస్సి సెల్ అధ్యక్షులుఅచ్చిరాజు,జనసేన పార్టీ మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్,ముత్యాల చక్రపాణి,సచివాలయ సిబ్బంది.డిజిటల్ అసిస్టెంట్ బలరాం,వెల్ఫేర్ అసిస్టెంట్, గౌతమి లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ ని కలిసిన జనసేన నేతలు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేషను నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణ రాజు నేతృత్వంలో జనసైనికులు మంత్రి ని కలిసి పలు విషయాలపై చర్చించారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు సువర్ణ రాజు తెలిపారు. అయితే గోపాలపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి నాయకులంతా కష్టించి పనిచేయాలని మంత్రి తెలిపారు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పార్టీని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం నిడదవోలు మండలం రావిపాడు లో పంపిణీ చేసిన పింఛన్ల కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లజర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు చోడ సాని బాపిరాజు,



కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, గుండా బత్తుల వరుణ్ కుమార్, తలంశెట్టి శ్రీనివాస్ కొటారి అనిరుద్, కొత్తపల్లి వంశీకృష్ణ, బిజెపి నాయకులు తలంశెట్టి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# శ్రీదేవి పుంత రోడ్డుకు శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**జువ్వలపాలెం,శ్రీదేవి పుంత, దర్శిపర్రు రోడ్డుకు 49 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, బీటి రోడ్డు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పాలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్మాణం నాణ్యత అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పుల్లబాబి మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్నారని గిట్టనివారు అభివృద్ధిని ఓర్వలేక అనేక మాటలు మాట్లాడుతున్నారు. అది సరికాదని బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న కృషిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు పాలూరి వెంకటేశ్వరరావు, పాలూరి బోరయ్య, చల్లారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు



## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,డిసెంబర్ 31;**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్లు అందజేయటం ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుధవారం బర్రింకలపాడు లో పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు నిర్ణయంతో లబ్ధిదారులు హర్ష వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అర్హులైన లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు .కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ టి ఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏపీ టి ఎఫ్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. వారితోపాటుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బివి నారాయణ , లంక రాజు, రూరల్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాగరాజు శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు సెక్రటరీలుపాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య,కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఒక్క రోజు ముందుగా పింఛన్లు పంపిణీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ఒకరోజు ముందుగానే పింఛన్ అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతీ నెల మొదటి తారీకున పేద ప్రజలకు పింఛన్ పంపిణీ కార్యక్రమం.. సజావుగా సాగుతుందో లేదో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని.. స్థానిక నాయకులను ఆదేశించడంతో
తాడేపల్లిగూడెం పట్టణంలో.. ఉదయాన్నే స్థానిక 17,19వ వార్డులలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పాల్గొని.. పెన్షన్లు పంపిణీ చేసి
పింఛనుదారులను, పంపిణీ చేసే సచివాలయ సిబ్బందిని కూడా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సరే తనకు తెలియజేయాలని
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అన్నారు.. వీరితోపాటుగా.. 17వ వార్డు,19వ వార్డు సచివాలయ సిబ్బంది నీలా కుమారి,తదితరులు పాల్గొన్నారు

## వీరుడిలా విష సర్పముతో పోరాడి వీర మరణం పొందిన సునకం ..



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 31 :** అడ్డతీగల మండలం, పింజరుకొండ గ్రామంలో పేరేంటి. నరసింహమూర్తి చేను మకంలో ఆవులు, గొర్రెలు, మేకలు పెంచుతూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం ఉదయం సుమారుగా తొమ్మిది అడుగులు ఉన్న గిరినాగు తన ఇంటి లోపలికి ప్రవేశిస్తుండగా, తన పెంపుడు జంతువు (శునకం ) చూసి గిరినాగు పై దాడి చేసి గిరినాగును చంపేసింది. తరువాత రెండు గంటల వ్యవధిలో తన పెంపుడు శునకం కూడా పాము కాటుకు గురై చనిపోయిందని ఇంటి యజమాని పేరేంటి. నరసింహమూర్తి తెలిపారు. గతంలో ఇలాంటి సందర్భాల్లో ఇటువంటి విష సర్పాలను తన పెంపుడు శు నకం చంపివేసిందని తెలిపారు. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ ఈసారి తన పెంపుడు శునకం కూడా చనిపోవడంతో ఇంటి సభ్యులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు . పింజరకొండ గ్రామానికి సుమారుగా ఒక కిలోమీటర్ దూరంలో విద్యుత్ సరఫరా లేని ప్రదేశంలో ఐదు కుటుంబాలు నివసిస్తున్నాము అని, విష సర్పాలు తరచూ వస్తూ ఉంటాయని విద్యుత్ సరఫరా లేకపోవడంతో భయంతో జీవిస్తున్నామని అక్కడ నివసిస్తున్న కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులు కొత్తగా విద్యుత్ సరఫరాను ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. విద్యుత్ సరఫరా అక్కడికి రాలేక పోతే కనీసం ఇటీవల కాలంలో ప్రధానమంత్రి సూర్య గర్ పథకంలో సోలార్ విద్యుత్ ఇప్పించవలసిందిగా అధికారులను కోరుచున్నారు

## అధికార పక్షంలో రప్పా రప్పా అని అంటే వైసిపి వాళ్ళు తిరగగలరా?





- రూరల్ నియోజకవర్గంలో
- రూ. 70కోట్లతో పనులు
- సీఎం సహాయ నిధి నుంచి రూ 3 కోట్ల సాయం
- ఏప్రిల్ నెలలో కార్పొరేషన్ ఎన్నికలు
- మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్,31**
కూటమి అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినప్పటికీ అభివృద్ధి , సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.
గత వైసిపి హయాంలో లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. బుధవారం గోరంట్ల తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ . జగన్ హయాంలో 8లక్షల కోట్ల రూపాయల అప్పు తెచ్చి కూడా అభివృద్ధి గాలికొదిలేశారని ఆయన విమర్శించారు.
చంద్రబాబు , లోకేష్ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చూస్తున్నారని గోరంట్ల అన్నారు. . తన నియోజక వర్గంలో రూ 70కోట్ల పనులు జరుగుతున్నాయని, సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 3కోట్లు తీసుకొచ్చామని ఆయన తెలిపారు. బుధవారం 30మందికి రూ.20 లక్షల పైగా చెక్కులు అందించామని గోరంట్ల తెలిపారు. పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే వైసిపి దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. జగన్ బెదిరింపులతో పెట్టుబడిదారులు, పరిశ్రమలు రాష్ట్రం నుండి పారిపోయాయని, కేసులుతో అందరినీ వేధించారన్నారు. 175 సీట్లు గెలుస్తానని 11 సీట్లకు ఎందుకు పడిపోయామని జగన్ చేసుకోవాలన్నారు. పోలవరం, అమరావతిని భ్రష్టు పట్టించి ఆస్తులు కొల్లగొట్టారని గోరంట్ల విమర్శించారు. అధికారం లేకున్నా ఆగడాలు ఆగలేదని, రప్పా రప్పా అని కత్తులు పట్టించి, భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని గోరంట్ల ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్న తాము రప్పా రప్పా అంటే వైసీపీ వారు రోడ్లపై తిరగగలరా అని గోరంట్ల ప్రశ్నించారు. మళ్ళీ వచ్చేస్తాం అని జగన్ గోరంట్ల పేర్కొంటూ జగన్ మళ్ళీ రానేరాడని, కూటమి కలిసికట్టుగా జగన్ ను అధికారంలోకి రాకుండా అడ్డుకుం టుందని అన్నారు. జగన్ జైలు పక్షి, బెయిల్ పక్షి అని, జగన్ వెళ్ళేది జైలుకే అని ఆయన వ్యాఖ్యానించారు.
కార్పొరేషన్ ఎన్నికలు ఏప్రిల్ నెలలో జరిగే అవకాశం ఉందని ,గ్రామాలను విలీనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు, మౌలిక వసతులు లేవని ఆయన గుర్తుచేసారు. స్థానిక సంస్థలతో పాటు కార్పొరేషన్ కి ఎన్నికలు జరిపించడానికి కసరత్తు జరుగుతుందన్నారు. పుష్కరాల కోసం సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో శాశ్వత అభివృద్ధి పనులు జరగాలని గోరంట్ల చెప్పారు. పుష్కరాలకు కూడా కేంద్ర సహకారం అవసరం అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్స్యేటి ప్రసాద్, కడియం మండలం తెదేపా అధ్యక్షులు వెలుగుబంటి రఘురాం, రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంఘం డైరెక్టర్లు పందురి అప్పారావు, దాలిపర్తి వేమన, తలారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.


## ముక్కోటి ఏకాదశి న భక్తఅంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**ముక్కోటి ఏకాదశి పవిత్రతను తాడేపల్లిగూడెం మండలం అరుగోలను లో చెరువు గట్టు ఎన్ డి కె బ్రదర్స్ నూకల బుల్లియ్య అధ్యరయం లో ఉన్న శ్రీ సువర్ణ లదేవి సమేత ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి మంగళవారం రావటం తో ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామి వారికి ఎన్ వి ఆర్ హాస్పిటల్ పడాల మధు డా శ్రీమతి దుర్గ దంపతులచే తమలపాకుల పూజ, స్వామి వారికి వివిధ రకాల పండ్ల రసాలు లతో, పంచఅమృతల పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులకు పాల్గొన్నీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నూకల బుల్లియ్య ఎన్ వి ఆర్ ఎమర్జెన్సీ హాస్పిటల్ మధు డా. దుర్గ సౌజన్యశీ తో హైదరాబాద్ వారి జబర్దస్ టీం వారి హైపర్ అది రేజింగ్ రాజు, దుర్గారావు, శాంతకుమారి లచే



వినోద కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం జబర్దస్త్ టీమ్ కి ఎన్ డి కె బ్రదర్స్ చే సన్మానించారు.

## వై రామవరంలో పోలవరం జిల్లా కార్యాలయం ప్రారంభం




**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 31:** మండల కేంద్రమైన వైరామవరంలో నేడు పోలవరం జిల్లా కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందని ఎంపీడీవో కే. బాపన్న దొర తెలిపారు.
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు వై రామవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులందరూ హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

- తాడేపల్లిగూడెం డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ సూచనలు



**పెన్ పవర్, తాడేపల్లిగూడెం, డిసెంబర్ 31 :**తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు జాగ్రత్తగా, శాంతియుతంగా జరుపుకోవాలని తాడేపల్లిగూడెం డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ సూచించారు. నూతన సంవత్సర సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.
డిసెంబర్ 31 రాత్రి 11 గంటల వరకు మాత్రమే వాహనాల అనుమతి ఉంటుందని, ఆ తర్వాత ప్రధాన కూడళ్లలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. తాడేపల్లిగూడెంలో 10, తణుకులో 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే రూ.2 లక్షల వరకు జరిమానా లేదా రెండు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని స్పష్టం చేశారు.
రోడ్లపై కేకులు కట్ చేయడం, బాణాసంచా కాల్చడం పూర్తిగా నిషేధమని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. రేస్ డ్రైవింగ్, బైక్ రేస్‌లు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.
ప్రధాన కూడళ్లలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించి నూతన సంవత్సరాన్ని సురక్షితంగా జరుపుకోవాలని డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్ కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ ఉంగుటూరు నవంబర్ 31:**వందమంది వృద్ధులకు దుస్తుల పంపిణీ రక్తదాన శిబిరం నిర్వహణ
ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉంగుటూరు మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.
నియోజకవర్గ కేంద్రం ఉంగుటూరులో వెలుగు సంస్థ ఆధ్వర్యంలో, ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ సౌజన్యంతో 100 మంది వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 31 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
అదేవిధంగా వెలుగు సంస్థ ద్వారా సంచార మంచినీటి ట్యాంకుకు మరమ్మతులు చేసి ఆధునీకరించి గ్రామానికి అంకితం చేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వాసు బాబు సోదరుడు చిన్నబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ మరడ మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యురాలు కోరిపల్లి జయలక్ష్మి, సొసైటీ మాజీ చైర్మన్ పాపారావు బాబ్జీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఎంపీటీసీల చాంబర్ నాగరాజు, మండలంలోని వైకాపా ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అట్టహాసంగా తమ నాయకుడు వాసు బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు.

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,డిసెంబర్ 31;**నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక సంస్కరణాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.



ముఖ్యంగా పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు
పోలవరం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యా,వైద్య రంగాల బలోపేతం దిశగా ఇప్పటికే పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రజల సహకారంతో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.
అలాగే పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని సూచించారు.
ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన రాజకీయ జీవన లక్ష్యమని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. నియోజకవర్గానికి అభివృద్ధి, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.** ఈరోజు తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్ ఐ అప్పారావు తెలిపిన కేసు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి . ది. 30.12.2025 వ తేదీ రాత్రి సమయంలో నిడదవోలు బి నవాబ్ పాలెం రైల్వే స్టేషన్ల మధ్య ఎర్ర కాలువ దగ్గరలో కె ఎమ్ నోబర్ .549/27- 25 వద్ద మరియు అప్ లైన్ ట్రాక్ మధ్య ఎవరో గుర్తుతెలియని సుమారు 30 నుండి 35 సం..ల వయస్సు కలిగిన వ్యక్తి రత్నాచల్ ఎక్స్ ప్రెస్ రైలు వెళ్ళు సమయము లో రైల్వే ట్రాక్ మీదకు రాగా రైలు గుద్ది ఈడ్చుకొని పోగా, మృతుని తల పూర్తి గా తెగి పోయి పగిలి పోయి ఆనవాలు లేకుండా పోయి, అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని వివరాలు తెలియ రానట్లు మృతదేహమును తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించి మార్చురీ రూమ్ నందు భద్రపరిచినట్లు మృతుడు బ్లూ, ఆరెంజ్ గడుల చొక్కా, ఎరుపు, నలుపు షార్టులు ధరించి ఉన్నట్లు మృతునికి సంబంధించి ఏ విధమైన వివరాలు తెలియ రానట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్ ఐ అప్పారావు తెలియజేసినారు. వివరాలు తెలిసి 9490617090. రైటర్ 8019157528 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని
తాడేపల్లిగూడెం జి ఆర్ పి ఎస్. ఐ. పి.అప్పారావు తెలియజేసారు.

## సనాతన ధర్మం ఆచరించాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.** ప్రజలందరూ సనాతన ధర్మాలను ఆచరించి భగవంతుని ఆశీస్సులు పొందాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం పెద తాడేపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి, కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, పాతూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తదితర ఆలయాలను ఎమ్మెల్యే సందర్శించారు.ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి తదితర పర్వదినాలలో ప్రజలందరూ భక్తి ప్రపత్తులతో భగవంతుని ఆశీస్సులు పొందాలని, సనాతన ధర్మాలను ఆచరించాలని అన్నారు. ఫిబ్రవరిలో జరిగే కుంచనపల్లి శ్రీ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. దేవాలయాల నిర్మాణానికి నిర్వహణకు సహకరిస్తున్న భక్తులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి తో పాటుగా పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, పరిమి సురేష్, కరటూరి గోవింద్, పాలూరు వెంకటేశ్వరరావు, నల్లగంచి రాంబాబు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## క్రీడా నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీనివాస్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 31.**
విద్యార్థులందరికీ క్రీడా నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. హై స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన సమీక్షించారు. వాటర్ ఫౌంటెన్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సౌకర్యాలు లేక ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతున్నారని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన తెలియజేశారు. పి ఫోర్ విధానాల్లో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ బృహత్తర అభివృద్ధి కార్యక్రమాన్ని ఎంతో శ్రమతో, అంకితభావంతో నిర్వహిస్తున్న ఎన్ వి సత్యనారాయణ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, బొలిశెట్టి రాజేష్, తోట రాజా, పుల్లా బాబి, ఎన్ వి సత్యనారాయణ, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖ నాయకులకు కంబాల నూతన సంవత్సర శుభాకాంక్షలు....



**గోకవరం, పెన్ పవర్, డిశంబర్ 31:** కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని పలువురి, ప్రజాప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం కలిసి, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు అండ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అనిమిరెడ్డి మాల కొండయ్య, కాకినాడ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీవత్సవాయ వరాల బాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రముఖులతో పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కర్రి మణికంఠ, అంబటి శ్రీను, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ధవలేశ్వరం లో గంజాయి అక్రమ



**ఇద్దరు నిందితులను అరెస్ట్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 31:** ధవలేశ్వరం లో గంజాయి అక్రమ రవాణా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసామని ధవలేశ్వరం సిఐ టి గణేష్ తెలిపారు . గ్రామంలోని లేవట్ ఒక ప్లాస్టిక్ బాగ్ లో 21 కేజీల గంజాయిని వైజాగ్ ఏజెన్సీ ఏరియా నుండి కొనుక్కొని తెచ్చుకుని రాజమండ్రిలో ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నట్లు వారు చెప్పారన్నారు. గంజాయి ని సీజ్ చేసి ముద్దాయిలును అరెస్ట్ చేసి ధవళేశ్వరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ధవళేశ్వరం టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న విడదవోలు సూర్య గాంధీ అలియాస్ (-28 )సం.లు అదేమ్మ దిబ్బ కు చెందిన గోలగాని బంగారు తిమ్మరాజు అలియాస్ రాజు, శివ కేశవ, వయస్సు -25 లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. స్వాదిన పర్చుకున్న 21 కేజీల గంజాయి విలువ సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందన్నారు. మొదట ముద్దాయి విడదవోలు సూర్య గాంధీ అను అతని పై గతంలో 6 క్రిమినల్ కేసులు పలు పోలీస్ స్టేషన్ లో ఉన్నాయిని, మండపేట పోలీస్ స్టేషన్ రౌడి షీట్ ఉందన్నారు.

రెండవ ముద్దాయి గోలగాని బంగారు తిమ్మరాజు రాజు అను అతని పై గతంలో 5 క్రిమినల్ కేసులు పలు పోలీస్ స్టేషన్ లో ఉన్నాయిని, రాజమహేంద్రవరం 3 పోలీస్ స్టేషన్ లో రౌడి షీట్ ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. నరసింహ కిశోర్ పై కేసులో గంజాయిని ముద్దాయిలను పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన సౌత్ జోన్ శ్రీమతి భవ్య కిషోర్, గణేష్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, ధవళేశ్వరం, . హరి బాబు సబ్ ఇన్స్పెక్టర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను, కానిస్టేబుల్ లక్ష్మణ్, ప్రసాద్ ని ప్రత్యేకంగా అభినందించినారు.

మత్తు పదార్థాలను తాగడం గానీ, రవాణా చేయడం గాని, కలిగి ఉండడం గానీ చేయకూడదని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కూటమిప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం -సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.**
కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం పరిధిలోని దుద్దుకూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సువర్ణ రాజు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని ప్రగతి పదం లో నిలుపుతున్నారన్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం ఖాయం అన్నారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ వంటి మానవత్వం కలిగిన వ్యక్తుల ఆవశ్యకత ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ముళ్ళపూడి దొరాజి చౌదర్ని జనసేన పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు శ్రీరామ మూర్తి, బిజెపి నాయకులు రామారావు, ఏఎంసి డైరెక్టర్ పోలిమాటి నాని, ఇందిర, కే తాతారావు, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంలో 17వ గిరిజన యువ సమ్మేళనం ప్రారంభం




**ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యాలు గిరిజన సంస్కృతికి ఘన వేదిక**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 17వ గిరిజన యువ సమ్మేళనం బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై ఉత్సా హంగా పాల్గొన్నారు.గిరిజన యువతకు దేశం లోని సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిపై అవ గాహన కల్పించడంతో పాటు భారతదేశపు విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేయడమే లక్ష్యంగా వారం రోజుల పాటు ఈ సమ్మేళనం నిర్వహించనున్నారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన మై భారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ అంసుమన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాల్లోని వామ పక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన యువతకు దేశంలో జరుగుతున్న అభి వృద్ధిని ప్రత్యక్షంగా చూపించేందుకు ఇటువంటి యువ సమ్మేళనాలు దోహదపడతాయన్నారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్ వ్యవస్థ ద్వారా గిరిజనులకు కల్పిస్తున్న అవకాశాలను అర్హులైన యువత పూర్తిగా అవగాహన చేసుకుని సమర్థ వంతంగా వినియోగించుకోవాలని సూచించా రు.ఆధునిక నైపుణ్యాలను సంప్రదాయ జ్ఞానం తో సమన్వయం చేస్తూ అభివృద్ధిలోని అంతరా లను తగ్గించి, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించి తమ గిరిజన సమాజాల సమగ్ర అభి వృద్ధికి యువత ముందుండాలని ఆయన పిలు పునిచ్చారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, జాతి నిర్మాణంలో మార్పు కారకులుగా గిరిజన యువత క్రియాశీల పాత్ర పోషించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ విశాఖపట్నం ఉప డైరెక్టర్ జి. మహేశ్వరరావు, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి) కమాండెంట్ సురజ్ ప్రకాశ్ జోషి, హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ జనరల్ మేనేజర్ పి. విజయకుమార్, వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి రెహము న్నిసా బేగం, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వి.జి. రెడ్డి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత లీలాప్రసాద్, సెట్విస్ అధికారి ఎం. రమ్య, సీనియర్ పాత్రికేయుడు ఎన్. నాగేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.సాంస్కృతిక వైభవంగా గిరిజన నృత్యాలు సమ్మేళనం సందర్భంగా ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత తమ సంప్రదాయ సామూహిక నృత్యా లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. డిజిటల్ యుగంలోనూ తమ సాంస్కృతిక గుర్తింపును ఎలా పరిరక్షించుకుంటున్నారో ఈ ప్రదర్శనలు స్పష్టంగా చాటాయి. సంప్రదాయ వేషధారణలో ప్రదర్శించిన లయాత్మక నృత్యా లు, ఆత్మీయ సంగీతం, వేణువుడప్పుల వంటి వాద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘటన

**4.8 కేజీల శిశువుకు సహజ ప్రసవం**

**పండంటి శిశువు జననం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య బృందానికి అభినందనలు**

**విశాఖ, పెన్ పవర్, డిసెంబర్ 31 :** అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్య బృందం అరుదైన వైద్య విజయాన్ని నమోదు చేసింది. సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు లేని జిల్లా ఆసుపత్రిలోనే 4.8 కేజీల బరువు కలిగిన శిశువును సురక్షితం గా సహజ ప్రసవం ద్వారా జన్మింపజే సి వైద్యులు తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. సుమారు నాలుగు గంటలపాటు నిరంతర శ్రమతో వైద్యులు, నర్సులు తీసుకున్న జాగ్రత్తల వల్ల తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నా రు.పెందుర్తి ప్రాంతానికి చెందిన కె. రూపవతి 25 గర్భవేదనల తో మంగళవారం అర్ధరాత్రి అనకాపల్లి జిల్లా ఆసుపత్రి లో చేరారు. ఇది ఆమెకు తొలి కాన్పు. గర్భధారణ ఎనిమిదో నెలలో చేసిన అల్ట్రాసౌండ్‌లో శిశువు బరువు సుమారు 3 కేజీలుగా అంచనా వేయగా, తొమ్మి ది నెలలు పూర్తయ్యే సరికి శిశువు బరువు గణనీయంగా పెరిగింది. దీంతో సహజ ప్రసవం లేదా సిజేరియన్‌రెండు విధానాలకూ అవస రమైన అన్ని ఏర్పాట్లను వైద్యులు ముం దుగానే సిద్ధం చేశారు.ప్రసవ సమయంలో శిశువు తల బయటకు వచ్చినప్పటికీ భుజాలు బయటకు రాకపోవడంతో క్షణాల పాటు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. శిశువు అధిక బరువుతో ఉండటమే ఇందుకు కారణం. ఈ దశలో సిజేరియన్ తప్ప నిసరి అవుతుందన్న ఆందోళన ఏర్పడినా, వైద్యులు 'వుడ్స్ కార్క్ స్క్రూ' మ్యానోవర్ అనే ప్రత్యేక వైద్య పద్ధతిని




నైపుణ్యంతో అమలు చేశారు. ఫలితంగా శిశువు భుజాలు సుర క్షితంగా బయటకు వచ్చి సహజ ప్రసవం విజ యవంతమైంది.డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు మాట్లాడుతూ, సెకండరీ స్థాయి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి అధిక రిస్క్ కేసుల్లో సహజ ప్రసవం జరగడం చాలా అరు దని తెలిపారు. ఈ ప్రక్రియలో డాక్టర్ సౌజన్య, డాక్టర్ మానస పీహెచ్‌డీ థర్డ్ ఇయర్ విద్యార్థి ని, స్టాఫ్ నర్సులు జగదీశ్వరి, జే. కుమారి, ఏఎన్ఎం సరస్వతి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.సాధారణంగా 4 కేజీలకు మించి బరువు కలిగిన శిశు వులను 'మాక్రోసోమియా' కేసులుగా పరిగణిస్తారు. ఇలాంటి సందర్భాల్లో శిశువుకు శ్వాసకోశ సమస్యలు, తల్లికి అధిక రక్తస్రావం లేదా పెర్నియల్ టియర్ వంటి ప్రమా దాలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల చాలా సందర్భాల్లో వైద్యులు సిజేరియన్‌కు ప్రాధాన్యం ఇస్తారు. అయితే, అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు తీసుకున్న అప్రమత్తత, అనుభవంతో ఈ ప్రమాదాలను అధిగమించి సహజ ప్రసవాన్ని సాధ్యం చేశారు.ఈ ఘనతపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య బృందాన్ని అభినందించారు. "అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలకు సుమారు 400 ప్రసవాలు జరుగుతుంటే, వాటిలో 65 నుంచి 70 శాతం వరకు సహజ ప్రసవాలే కావడం అభినందనీయం. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతోంది. కొత్త సంవత్సరంలోనూ ఇదే స్ఫూర్తితో సహజ ప్రసవాలకు వైద్యులు మరింత ప్రాధాన్యం ఇవ్వాలి" అని మంత్రి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ ఘటన అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల అంకితభావానికి నిదర్శనంగా నిలిచి, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచింది.

## కోడి కత్తులు తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు - సీఐ నాయక్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 31.**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపుంజులకు కట్టే కత్తులను తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సీఐ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. బుధవారం సాయంత్రం అయిన స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హుకుంపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కోడి కత్తులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారన్నారు. ఎస్సై మనోహర్, శిక్షణ ఎస్ఐ శివ గణేష్ లు సంఘటన స్థలానికి వెళ్లి అదుపులో తీసుకున్నామన్నారు. అతని వద్ద 40 తయారుచేసిన కత్తులు, కత్తులు తయారు చేయడానికి ఉపయోగించే పరికరాలు ఉన్నాయన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని నిందితుని అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇది ఇలా ఉంటే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎక్కడైనా కోడి పందెములు నిర్వహించడానికి ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోపాలపురం, దేవరపల్లి మండలాల్లో ఇప్పటికే సుమారు 700 మంది పై కేసులు నమోదు అయ్యి ఉన్నాయన్నారు. వారిలో కొంతమందిని బైండ్ వార్ చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

## ఎం.పి.యు.పి.ఎస్.పాఠశాలను పరిశీలించిన కామేశ్వరి




**వి.ఆర్.పురం**
**పెన్.పవర్.డిసెంబర్.31:** మండలంలోని వడ్డిగూడెం ఎం.పి.యు.పి.ఎస్.పాఠశాల పరిసరాలను బి.జె.పి.జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి పరిశీలించారు.పాఠశాలలోఉన్న సమస్యలను ఉపాధ్యా యులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంత రం విద్యా ర్థులతో కలసిబోజనంచేశారు.ఈసంద ర్భంగా బి.జె.పి. జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి,మాట్లాడుతూ విద్యార్థు లు పట్టుదలతోచదువుకొని,మంచిమార్కులతో పాసు అయి,మీతల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని,కోరారు.విద్యార్థులకు ఉపాధ్యా యులు పాఠాలను అర్థం అయ్యోవిధంగా బోదించి,నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిద్దిదాలని,కోరారు.ఈకార్య క్రమంలో కె.వెంకటరమణ (హెచ్.ఎం.)పాఠశాల ఉపాధ్యా యులు తదితరులుపాల్గొన్నారు.

# 2025లో కూటమి ప్రభుత్వ పాలన చరిత్రాత్మకం సంక్షేమం, అభివృద్ధిలో రికార్డు విజయాలు

## సంక్షేమ పాలనకు ప్రతీక కూటమి ప్రభుత్వం ముందస్తు పెన్షన్ల పంపిణీతో పాటు లబ్ధిదారులతో న్యూ ఇయర్ వేడుకలు :

* రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం టోకూరు పంచాయతీ పరిధిలోని రావివలస, ములియగూడ, పూలగూడ గ్రామాల్లో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ బాటను నేడు నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వృద్ధులకు ₹4,000, వికలాంగులకు ₹6,000, ఒంటరి మహిళలకు ₹4,000, వితంతువులకు ₹4,000, చికిల్ సెల్ అనీమియా బాధితులకు ₹10,000, పెరాల్సిస్ వంటి కఠిన వ్యాధిగ్రస్తులకు ₹15,000 పెన్షన్లు అందిస్తున్నామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమాలు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి పునరుజ్జీవనం పొందిందని అన్నారు.

భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధిఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కల్పిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించగా, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో జనసేన నాయకులు



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 31 :-** చింతపల్లి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు సుర్ల వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజా రంజక పాలన సాగుతుందని అందరికీ పెన్షన్లు అందజేస్తుందని తెలిపారు,రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన సంవత్సరానికి ఒకరోజు ముందుగానే వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ అందించడం వల్ల పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కూటమి ప్రభుత్వానికి సుర్ల వీరేంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## డీవీఎంసీ సభ్యునిగా ములకలపల్లి రాజు నియామకం.




**పరవాడ (పెన్ పవర్) డిసెంబర్ 31:** అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనిటరింగ్ (డివిఎంసి) సభ్యునిగా ములకలపల్లి రాజు (ఎండి రాజు) ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీమతి విజయ్ కృష్ణన్ చేతుల మీదగా ఉత్తర్వులు అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు విధులు పై అవగాహన కల్పించడానికి, వారి అభివృద్ధికి డివిఎంసి కృషి చేస్తుంది. డివిఎంసి కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉంటారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాల నుండి ఐదుగురు, ఎన్జీవోల నుండి ముగ్గురు, మొత్తం ఎనిమిది మంది సభ్యులుగా ఉంటారు. డివిఎంసి సభ్యునిగా రాజును నియమించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడంలో విశేషం కృషి చేసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు, జనసేన పార్టీ మండల ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, ఉమ్మడి రూరల్ విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

### రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే మైలురాయిగా నిలిచాయని విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని, 'తల్లికి వందనం' కింద రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా, ఇప్పటికే 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి రూ.1,144 కోట్ల వ్యయం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని, దీపం2 కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటివరకు రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని, నెలకు సగటున రూ.2,750 కోట్లు పంపిణీ జరుగుతోందని చెప్పారు.

మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు వార్షిక సాయం, అన్నా క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి భోజన సౌకర్యం వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. మైనారిటీలు, పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులు, జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గౌరవ వేతనాలు,



గ్రాట్యుటీలు అమలు చేయడం ద్వారా సామాజిక భద్రతను బలోపేతం చేశామని తెలిపారు. విద్య, ఉపాధి రంగాల్లో మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ నియామకాలు పూర్తయ్యాయని చెప్పారు. పరిశ్రమల రంగంలో సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రానున్నాయని, విశాఖ ఐటీ హబ్, గూగుల్‌రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నాయని అన్నారు.

వ్యవసాయం, నీటి నిర్వహణ, రహదారులు, పారిశుధ్యం, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, పోలవరంవెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి పునర్నిర్మాణం, విశాఖఅమరావతితిరుపతి మూడు ప్రాంతాల సమతుల్య అభివృద్ధి ద్వారా రాష్ట్రం డబుల్ డిజిట్ వృద్ధి (11.28%) సాధించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక జాతీయ ప్రాజెక్టులు రాష్ట్రానికి దక్కాయని చెప్పారు.

మొత్తంగా 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమంఅభివృద్ధి రెండింటికీ సమన్వాయం చేసిన ఏడాదిగా నిలిచిందని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా ప్రజల కలలను సాకారం చేస్తామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన డాక్టర్ కందుల నాగరాజు



**అల్లిపురం పెన్ పవర్ డిసెంబర్ 31:**ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి సర్కార్ పాలన విజయవంతంగా కొనసాగుతుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.

32వ వార్డు అల్లపురం ప్రాంతంలో ఆయన వృద్ధులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం అందరికీ పెన్షన్లను అందజేస్తుందని చెప్పారు. ప్రజల మంచి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తరతకుండా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగుతుందని వెల్లడించారు.

గత వైసిపి ప్రభుత్వం హయాంలో కంటే నేటి కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు.

ఈ ప్రభుత్వ పాలనలో ప్రజల స్వేచ్ఛగా బ్రతుకుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా వాళ్ళని అనగదొక్కే ప్రయత్నాలు చేశారని తెలిపారు.

పరిధిలు, పరిమితులు నిర్దేశించి ప్రజల గొంతు నొక్కారని ఆరోపించారు.

కూటమి సర్కార్ ప్రభుత్వం రావడంతో ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 32 వ వార్డు అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ బుజ్జి, కృష్ణ ,వై.ఆది బాబు, కే.అప్పారావు, లలిత కుమారి ( డబ్ల్యూడిఎస్), ఇన్చార్జ్ అడ్మిన్ కృష్ణ కుమార్ యాదవ్, పి.నేలబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో సికెల్ సెల్ స్పెషల్ డ్రైవ్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31**:అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు జీకే వీధి పీహెచ్‌సీ, రింతాడ సబ్‌సెంటర్ పరిధిలోని జీటిడబ్ల్యూ బాలికల హాస్టల్‌లో సికెల్ సెల్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బుష్రశ్రీ, డాక్టర్ శివరామ్ ఆధ్వర్యంలో నిర్వహించగా 71 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు.పరీక్షల్లో ఇద్దరు విద్యార్థినులను సికెల్ సెల్ క్యారియర్‌లుగా గుర్తించి, మెరుగైన పరీక్షల కోసం పాడేరు వెళ్లాలని సూచించారు. తదనంతరం హాస్టల్‌లోని వంటశాల, వాష్‌రూములు, తరగతి గదులను వైద్య బృందం తనిఖీ చేసింది. వంటశాలలో నీరు నిల్వ లేకుండా, ఎలాంటి చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలను నిత్యం శుభ్రం చేయాలని సూచించారు.అలాగే వాష్‌రూములను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినులకు వేడి నీరు అందించాలని, హాస్టల్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, గజ్జి వంటి వ్యాధులు వ్యాపించకుండా నివారించవచ్చని వివరించారు. ప్రతి గురువారం అందరూ విద్యార్థినులు ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని, దాని వల్ల రక్తహీనత రాకుండా ఉంటుందని అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య విద్య బోధించారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బుష్రశ్రీ, డాక్టర్ శివరామ్, హెచ్‌వీ ఎర్రయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఎం. సత్యనారాయణ,హెచ్‌ఎం సుమిత్ర, వార్డెన్ గంగాభవాని, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధితుల పాలిట దేవదూతగా మారిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 31 :**కష్టం చెప్పుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఓ నిరుపేద మహిళకు, ఆమె ఇద్దరు పిల్లలకు ఆశాజ్యోతి వెలిగించారు మహారాణిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ యాదవ్. బాధితుల పరిస్థితి ని స్వయంగా తెలుసుకుని, మానవతా దృక్ప థంతో స్పందించిన ఆయన చేసిన సహాయం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. మహా రాణిపేట దండుబజార్ ప్రాంతానికి చెందిన జైబూన్ అనే మహిళ 2007 సంవత్సరంలో బాషా అనే వ్యక్తితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. అయితే పెళ్లి అయినప్పటి నుంచే భర్త వేధింపులు తట్టుకోలేక, చివరకు ఇద్దరు ఆడపి ల్లలతో పాటు తల్లి సహాయంతో జీవనం సాగి స్తోంది. కుటుంబ పోషణ భారమంతా ఆమెపై పడటంతో, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ పెద్ద కుమార్తెను ఇంటర్మీడియట్ వరకు, చిన్న కుమా ర్తెను తొమ్మిదో తరగతి వరకు చదివించింది.

ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో న్యాయం కోసం సోమవారం విశాఖపట్నం పోలీస్ కమిష నర్‌ను ఆశ్రయించింది. ఆమె గోడు విన్న సీపీ బాధితులను మహారాణిపేట సీఐ దివాకర్ యా దవ్‌కు పంపించారు. బాధిత కుటుంబ పరిస్థితి ని కళ్లారా చూసిన సీఐ దివాకర్ యాదవ్ వెంట నే స్పందించారు.ఇద్దరు బాలికల చదువుకు అవసరమైన పుస్తకాలు, ట్యూషన్ ఫీజులు అందించడమే కాకుండా, జైబూన్ తల్లికి చీరలు కొనిచ్చారు. ఇకపై పిల్లల చదువుకు అవసరమై న ఖర్చులను తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు. అలాగే జైబూన్ భర్తను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, ఆమెకు జరిగిన అన్యాయంపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాధారణంగా పోలీస్ స్టేషన్లలో బాధితులతో దురుసుగా వ్యవహరిస్తారనే అభిప్రాయం ఉ న్నా, దానికి పూర్తి భిన్నంగా మానవతా విలు వలతో స్పందించిన మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్‌ను విశాఖ ప్రజలు హృదయపూర్వ కంగా అభినందిస్తున్నారు. బాధితుల పాలిట పోలీస్ అంటే భరోసా, సహా యం అనే అర్థాన్ని మరోసారి నిరూపించారు సీఐ దివాకర్ యాదవ్.

## పింఛన్లు పంపిణీ లో పాల్గొన్న గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు సూరిబాబు....



**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 31):** మండల కేంద్రమైన నాతవరం లో బుధవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పైల సూరిబాబు స్వయంగా పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు శెట్టి నానాజీ పాల్గొన్నారు.

## నాతవరం లో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు...



**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 31):** మండల కేంద్రమైన నాతవరం లో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందే పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.అబాగ్యుల సంక్షేమం కోసం ఏకకాలంలోనే పెంచిన పెన్షన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అప్పిరెడ్డి మాణిక్యం అన్నారు.ు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 31**:పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పెదజాడుమూరు, నిమ్మలపాలెం, వసువాడ, సంకాడ కొత్తూరు, సంకాడ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులకు ఇంటింటా వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.గత రెండు నెలలుగా (సెప్టెంబర్, అక్టోబర్) సాంకేతిక సమస్యల కారణంగా పెన్షన్ నిలిచిపోయిన 20 మంది లబ్ధిదారులకు ఆయా రెండు నెలల పెన్షన్లను కలిపి ఒక్కొక్కరికి రూ.12,000 చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దేశగిరి గోవిందరావు, యూనిట్ ఇన్‌చార్జి మామిడి చంటిబాబు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేశగిరి గంగాధర్, మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

### నూతన సంవత్సరాది పూర్వాపరాలు

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో సంవత్సరాది పండగను వివిధ దినాలలో జరుపుకుంటారు. ఇలా జరుపుకోవడానికి కారణం సంవత్సర పరిగణన వేరువేరు మాసాలలో జరగడమే. ప్రపంచంలో అత్యధికులు ఆచరించేది ప్రస్తుత గ్రెగేరియన్ క్యాలెండర్ క్రీ.శ.1582లో రూపొందించినది. జనవరి 1వ తేదీన నూతన సంవత్సర తొలి రోజును పండగలా జరుపుకోవడం సాపేక్షంగా కొత్త దృగ్విషయం. క్రీ.పూ.2000లో వసంత సమరాత్రి సమయాన మార్చి మధ్య కాలంలో మెసపొటేమియాలో నూతన సంవత్సర ఉత్సవాలు తొలి నాళ్ళలో జరుపుకునే వారు. అలాగే వివిధ ప్రాంతాలలో రుతు సంబంధంగా ప్రాచీనులు విభిన్న రోజులలో సంవత్సరాదిని పాటించేవారు. ఈజిప్టియన్లు, ఫొయెనిషియన్లు, పర్షియన్లు సమరాత్రి ప్రారంభం, గ్రీకులు శీతకాల ఆయనాంత సమయాన జరుపుకునే వారు. పూర్వపు రోమన్లు మార్చి నెల 1వ తేదీని కొత్త సంవత్సర ఆరంభ దినంగా నియమం పెట్టుకున్నారు. ఆనాటి క్యాలెండర్ మార్చితో ప్రారంభమై 10నెలలతో కూడి ఉండేది. లాటిన్ లో "సెప్టెం" అనగా ఏడు అని, "అక్టో" అనగా ఎనిమిది అని "నొవం" అనగా తొమ్మిది అని, "దశం" అనగా పది అని అర్థం. క్రీ.పూ.153లో ప్రప్రథమంగా జనవరి 1న నూతన సంవత్సర తొలి రోజుగా పరిగణించారు. వాస్తవానికి క్రీ.పూ.700 వరకు జనవరి మాసం ఉనికే లేదు. రోమ్ రెండవ రాజైన నుర్మా పొంటిలియస్ జనవరి, ఫిబ్రవరి మాసాలను జత చేయడం జరిగింది. రోమ్ సామ్రాజ్యంలో పౌర యుద్ధం చోటు చేసుకుని, గణతంత్ర రాజ్యంలో ఇరువురు ఉన్నతాధికారులైన అమాత్యులు కొత్తగా ఎన్నికైన సందర్భాన వారి పదవీ కాలాన్ని ఏడాదిగా నిర్ణయించారు. ఆ సందర్భంగా మార్చి నుండి జన వరికి తొలి రోజును మార్చినా, అది ఖచ్చితంగా పాటించ బడలేదు. అప్పటికీ మార్చి 1ననే కొత్త సంవత్సర వేడుకలు జరిగేవి. క్రీ.పూ.46లో జూలియస్ సీజర్ ప్రాచీన చాంద్రమానాధారిత రోమన్ క్యాలెండర్ ను మెరుగు పరిచి, సౌర మాన ఆధారిత నూతన క్యాలెండర్ ను పరిచయం చేయగా, సదరు క్యాలెండర్ జనవరి 1ననే కొత్త సంవత్సర ప్రారంభ దినంగా పరిగణింప చేయగా, అది క్రమేణ నిలకడగా పాటించ బడింది. మధ్యయుగాన ఐరోపాలో నూతర వత్సర సంబరాలు అన్యమత సంబంధమైనవిగా భావించ బడగా, క్రీ.శ.567లో జనవరి 1వ తేదీన నూతన సంవత్సర ప్రారంభ దినాన్ని పాల కులచే రద్దు చేయబడింది. మధ్యయుగ క్రైస్తవులు ఐరోపాలో చాలా వరకు కొత్త సంవత్సర దిన వేడుకలను జీసస్ జన్మదిన సందర్భంగా డిసెంబర్ 25న, మార్చి 1న, మార్చి 25న, ఈస్టర్ సందర్భంగా పాటించేవారు. 1582వ సంవత్సరంలో సంస్కరింపబడి, పునరుద్దరింప బడిన గ్రెగేరియన్ క్యాలెండర్ జనవరి 1వ తేదీని ప్రకటింపగా, వెనువెంటనే చాలా వరకు క్యాథలిక్ దేశాలు స్వీకరించాయి. తర్వాత క్రమంగా ప్రొటెస్టెంట్ దేశాలు కూడా స్వీకరించాయి. అయితే 1752 వరకు బ్రిటిషర్లు స్వీకరించలేదు. అప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్యం, వారి అమెరికన్ కాలనీలు మార్చి మాసంలోనే నూతన సంవత్స వేడుకలు జరుపుకునే వారు. 1752 తర్వాత బ్రిటిష్ రాచరిక పాలకులు తమ ఆధీనంలోని దేశాలన్నింటిలో జన వరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ఆచరించే చర్యలు గైకొన్నారు. మొట్టమొదటి సారిగా గ్రెగేరియన్ క్యాలెండర్ కు, జూలియస్ సీజర్ క్యాలెండర్ కు గల రోజుల వ్యత్యాసాన్ని సవరించి, 1582 అక్టోబర్ మాసంలో 5 నుండి 14వ తేదీలను ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్, పోలండ్ దేశాలలో లేకుండా చేసి, 4తర్వాత 15ను మార్చడం జరిగింది. 1752 సెప్టెంబరులో 3నుండి 13 తేదీలు తొలగించి, 11రోజులను లేకుండా సరి చేశారు.. జనవరి 7 ఈజిప్టియన్లు, 11న ఓల్డ్ స్కాటిష్, 14న ఈస్టర్న్ ఆర్థడాక్స్, 21న కొరియన్లు, మార్చి 1న రోమన్లు, ఏప్రిల్ 13,14ను (బైసాకి) నానక్ సాహి క్యాలెండర్ ఆధారంగా సిక్కులు, ఉగాదిని తెలుగువారు, ఏప్రిల్ 14ను అగ్నేయాసియా దేశాలు, ఏప్రిల్ మొదటి వారంలో పౌర్ణమిని బౌద్ధులు, మొహర్రం నెల మొదటి రోజు ఇస్లాం, జూన్ 21ని ఏనిషియెంట్ గ్రీక్, జూలై 8ని ఆర్మేనియన్, ఆగస్టు 8ని మళయాళీలు, 23ను జొరాస్ట్రియన్, సెప్టెంబర్ 1ని రష్యన్ ఆర్తడాక్స్ క్రిస్టియన్, 11ను ఇథియోపియన్, అక్టోబర్ 3ను మొరాకో, నవంబర్ లో దీపావళిని జైనులు, డిసెంబర్ లో సిక్కిం న్యూ ఇయర్ డేగా పాటించడం అనవాయితీ.

### ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

- 2 పేజి తరువాయి

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నుంచి సైన్యానికి ఉక్రెయిన్ భూభాగంలో 'భద్రతా బఫర్ జోన్'ను విస్తరించమని ఆదేశాలు వచ్చాయని రష్యా సైనిక జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, సుమీ, ఖర్కీవ్ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలను ఆక్రమించేందుకు రష్యా సైన్యాలు ముందుకు సాగనున్నాయి.మరోవైపు, పుతిన్ అధికారిక నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లు ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పుతిన్ ఇచ్చిన ఆదేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అడ్డుపడేలా భద్రతా బఫర్ జోన్ ఏర్పాటు చేయాలనేది పుతిన్ నిర్ణయం. ఇటీవల ఉక్రెయిన్ సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. పుతిన్ ఇచ్చిన తాజా ఆదేశాల ప్రకారం, బఫర్ జోన్‌ను మరింత విస్తరించడం కోసం సైన్యాలు ముందుకు కదలనున్నాయి.ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నప్పటికీ, పరస్పర దాడులు ఆగడం లేదు. రష్యా విదేశాంగ మంత్రి లవ్రోవ్ ప్రకారం, ఉక్రెయిన్ తాజాగా 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను రష్యాపై ప్రయోగించింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో సరిహద్దుల్లో సాంకేతిక, భౌగోళిక మార్పులపై మరిన్ని ఉద్రిక్తతలు ఏర్పడే అవకాశం ఉంది.

# 2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్...

# వెలిగిపోయిన స్కై టవర్

ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. క్యాలెండర్ మారుతున్న వేళ.. కిరిబాటి దీవుల తర్వాత న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం 2026కు ఘన స్వాగతం పలికింది. అక్కడి స్థానిక సమయం ప్రకారం గడియారం ముల్లు 12 దాటగానే.. ఆక్లాండ్ నడిబొడ్డున ఉన్న న్యూజిలాండ్ ఎత్తైన కట్టడం 'స్కై టవర్' బాణసంచా వెలుగులతో మెరిసిపోయింది.సుమారు 5 నిమిషాల పాటు సాగిన ఈ కనువిందులో 3,500 రకాల బాణసంచాను స్కై టవర్ అంతస్తుల నుంచి కాల్చారు. అయితే, అక్కడి వాతావరణం వేడుకలకు కాస్త ఆటంకం కలిగించింది. భారీ వర్షం, ఉరుముల సూచన ఉండటంతో న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లోని పలు చిన్న కమ్యూనిటీ ఈవెంట్లను రద్దు చేశారు. అయినా ప్రధాన వేడుకలు మాత్రం వర్షంలోనే కొనసాగాయి. ఆక్లాండ్ కంటే ముందే, పసిఫిక్ మహాసముద్రంలోని మారుమూల దేశమైన 'కిరిబాటి'లోని ఓ అటోల్ (కిరితిమతి దీవి) ప్రపంచంలోనే తొలిసారిగా 2026లోకి అడుగుపెట్టింది. అక్కడి అనుభవాన్ని ఓ పర్యాటకుడు వివరిస్తూ.. "శాటిలైట్లు లేవు, మనుషుల జాడ లేదు, చిమ్మచీకటి, లెక్కలేనన్ని పీతలు మాత్రమే ఉన్నాయి" అంటూ ప్రకృతి ఒడిలో న్యూ ఇయర్ జరుపుకున్నట్లు తెలిపారు.

ఇక 600 మంది జనాభా మాత్రమే ఉండే న్యూజిలాండ్ చాతం ఐలాండ్‌లోనూ కొత్త ఏడాది సంబరాలు జరిగాయి. తెల్లవార్లూ తమ బృందం వేడుకలు చేసుకుంటుందని అక్కడి ఓ హోటల్ యజమాని పేర్కొన్నారు. ప్రపంచంలోని తూర్పు దేశాల నుంచి పడమర వైపునకు కొత్త సంవత్సరం 2026 నెమ్మదిగా విస్తరిస్తోంది.

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

- 2 పేజి తరువాయి

సింహాచలం, నంద్యాల ఆలయాల్లో చోటుచేసుకున్న వరుస ఘటనలపై బుధవారం ఆత్మకూరులో మీడియాతో మాట్లాడుతూ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా ఘటనలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

ఈ సందర్భంగా మూడు ప్రధాన ఘటనలపై తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కోనసీమ జిల్లా ద్రాక్షారామం భీమేశ్వరాలయం వెలుపల ఉన్న శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేశామని, ఆలయ సిబ్బందిపై కక్షతోనే ఆ వ్యక్తి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిపారు. అక్కడ వెంటనే నూతన శివలింగాన్ని ప్రతిష్టించినట్లు పేర్కొన్నారు.అలాగే, నంద్యాల శ్రీ వేంకటేశ్వరస్వామి

ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీవి పెట్టిన వ్యవహారంపై కర్నూలు డిప్యూటీ కమిషనర్‌తో విచారణ జరిపిస్తున్నామని, బాధ్యుల నుంచి వెండి ఆభరణాలను రికవరీ చేస్తామని స్పష్టం చేశారు.

ఇక సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు వచ్చినట్లు ఫిర్యాదు చేసిన భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉద్యోగిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించామని వెల్లడించారు. ఆలయాల పరిరక్షణ, భక్తుల భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ముక్కోటి ఏకాదశి నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు.

## ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన కిరిబాటి

ప్రపంచమంతా 2026 కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. పసిఫిక్ మహాసముద్రంలోని కిరిబాటి దేశంలోని కిరితిమతి (క్రిస్మస్ ఐలాండ్) దీవిలో అప్పుడే కొత్త సంవత్సరం అడుగుపెట్టింది. ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన ప్రాంతంగా కిరితిమతి నిలిచింది. అంతర్జాతీయ సమయ రేఖ (×త్‌వతీఅఫ్‌అశీఖ్రీ ఇఫ్‌వ ాఅఱఅవ) ఆధారంగా ఇక్కడ కొత్త సంవత్సరం ముందుగా ప్రవేశిస్తుంది. భారత కాలమానం ప్రకారం ఇక్కడ మధ్యాహనం 3.30 గంటలకే కొత్త ఏడాది ప్రవేశించింది. దీంతో స్థానికులు బాణాసంచా పేలుస్తూ, ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు.కిరిబాటి దేశంలో అంతర్భాగమైన కిరితిమతి దీవి.. హవాయికి దక్షిణాన, ఆస్ట్రేలియాకు ఈశాన్యంలో ఉంది. కిరిబాటిలోని ఇతర ప్రాంతాలు కూడా మరికొద్ది గంటల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టనున్నాయి. తూర్పు నుంచి పడమర వరకు దాదాపు 4,000 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ దేశంలో అనేక పగడపు దీవులు (ా౦శీ్ర్రీం) ఉన్నాయి. భౌగోళికంగా హవాయికి దగ్గరగా ఉన్నప్పటికీ.. టైమ్ జోన్ల కారణంగా కిరిబాటిలో ఒక రోజు ముందుగానే న్యూ ఇయర్ వేడుకలు జరగడం విశేషం.

బ్రిటన్ నుంచి 1979లో స్వాతంత్ర్యం పొందిన కిరిబాటి జనాభా సుమారు 1,16,000. దీనిని స్థానికంగా 'కిరిబాస్' అని పిలుస్తారు. దక్షిణ పసిఫిక్‌లో అతిపెద్ద మెరైన్ రిజర్వ్ ఇక్కడే ఉంది. అయితే, గ్లోబల్ వార్మింగ్ కారణంగా సముద్ర మట్టాలు పెరుగుతుండటంతో.. లోతట్టు ప్రాంతాలైన ఈ దీవులు భవిష్యత్తులో ముంపు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. కిరితిమతి తర్వాత న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాలు వరుసగా 2026కు స్వాగతం పలకనున్నాయి.

## లోకేశ్ మార్క్ విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో ఈ మూడు కీలక శాఖల్లో అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి.

ఒకవైపు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూనే, మరోవైపు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర విద్యావ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ, కేవలం 150 రోజుల రికార్డు సమయంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేశారు. పైరవీలకు తావులేకుండా 'టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్' ద్వారా పారదర్శకంగా బదిలీలు చేపట్టారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే', క్రీడలు, జీవన నైపుణ్యాలపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులపై భారం మోపిన 45 యాప్‌లను తొలగించి, ఒకే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (ాజూూా) వంటి కార్యక్రమాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం ప్రశంసలు కురిపించారు. వీటితో పాటు, రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' పేరుతో విద్యా కిట్లను అందించారు.

ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో భారీ పెట్టుబడులు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా, దీని కోసం క్వాంటం కంప్యూటింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. టీసీఎస్, కాగ్నిజెంట్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి.

ముఖ్యంగా, రూ.87,520 కోట్ల భారీ పెట్టుబడితో రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్) డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏకంగా రూ.1.22 లక్షల కోట్ల విలువైన 52 అవగాహన ఒప్పందాలు (MoU) కుదిరాయి. దీని ద్వారా 2.32 లక్షల మందికి ఉపాధి లభించనుందని అంచనా.నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన విద్యా, ఐటీ రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఏడాది 4.10 లక్షల మంది యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వగా, వారిలో 1.45 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,483 జాబ్ మేళాలు నిర్వహించి 99,665 ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ావీజూూా) ద్వారా జర్మనీ, జపాన్ వంటి దేశాలకు నర్సులు, ఇంజనీర్లను పంపే కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లను ఆధునికీకరించి పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. అభ్యర్థుల నుంచి ఉపాధి కల్పన వరకు అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఏఐ-ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.

## ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ..

- 2 పేజి తరువాయి

కోసం ప్రభుత్వం రూ.2,743 కోట్లు విడుదల చేసింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నందిగం మండలం దీనబంధుపురంలో గతంలో పింఛన్లు నిలిచిపోయిన 9 మందికి కోర్టు ఆదేశాల మేరకు బకాయిలతో సహా పింఛన్లను పునరుద్ధరించారు. నిలిపివేసిన రోజు నుంచి ఇప్పటివరకూ లెక్కించిన మొత్తం రూ.18 లక్షలను మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ఆ 9 మంది లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

### పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు

మరోవైపు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని, కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు.

ఒకే లాంచర్ నుంచి రెండు 'ప్రళయ్' క్షిపణులు...

## ప్రయోగం విజయవంతం

భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. బుధవారం ఒడిశా తీరంలో ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను స్వల్ప వ్యవధిలో (ఝశ్రీఙశీ శ్రీఖబఅఎష్ట్ర) ప్రయోగించి వాటి సామర్థ్యాన్ని విజయవంతంగా పరిశీలించారు. యూజర్ ఎవాల్యుయేషన్ ట్రయల్స్‌లో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించినట్లు రక్షణ శాఖ వెల్లడించింది.బుధవారం ఉదయం 10:30 గంటల సమయంలో రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (ఐ=ఐూ) ఆధ్వర్యంలో ఈ ప్రయోగం జరిగింది. ప్రయోగించిన రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి, లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించాయని అధికారులు తెలిపారు. చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్‌లో మోహరించిన ట్రాకింగ్ సెన్సార్ల ద్వారా క్షిపణి పనితీరును ధృవీకరించుకున్నారు. డీఆర్డీవో సీనియర్ శాస్త్రవేత్తలు, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

'ప్రళయ్' క్షిపణి 150 నుంచి 500 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన సాలిడ్ ప్రొపెల్లెంట్ క్వాసీ-బాలిస్టిక్ మిసైల్. అత్యాధునిక నావిగేషన్, గైడెన్స్ వ్యవస్థలతో పనిచేసే ఈ క్షిపణి.. వివిధ రకాల వార్‌హెడ్‌లను మోసుకెళ్తూ శత్రువుల స్థావరాలపై విరుచుకుపడగలదు. హైదరాబాద్‌లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (=జ×)తో పాటు పలు డీఆర్డీవో ల్యాబ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (దీఐూ) వంటి సంస్థల సహకారంతో దీనిని అభివృద్ధి చేశారు.ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. సాల్వో లాంచ్ విజయవంతం కావడంతో క్షిపణి విశ్వసనీయత నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయంపై డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ మాట్లాడుతూ.. త్వరలోనే ఈ క్షిపణి వ్యవస్థను సైన్యంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.

## 2025లో ఏసీబీ దూకుడు

## 199 కేసులు, 273 మంది అరెస్ట్

తెలంగాణలో అవినీతిపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఉక్కుపాదం మోపింది. 2025 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 199 అవినీతి కేసులు నమోదు చేసి, 273 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా బుధవారం వెల్లడించారు. ఈ ఏడాది ఏసీబీ పనితీరుపై విడుదల చేసిన వార్షిక నివేదికలో కీలక వివరాలను ఆమె పంచుకున్నారు.నివేదిక ప్రకారం, 2025లో నమోదైన మొత్తం 199 కేసులలో 157 ట్రాప్ కేసులు ఉన్నాయి. లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఈ కేసుల్లో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులతో సహా మొత్తం 224 మంది నిందితులను అరెస్ట్ చేశారు. వీటితో పాటు, ప్రభుత్వ అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై 15 కేసులు, ప్రభుత్వ ఉద్యోగులు నేరపూరిత ప్రవర్తనకు పాల్పడినందుకు మరో 26 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 34 మందిని అరెస్ట్ చేసినట్లు డీజీ తెలిపారు.ఈ ఏడాది 15 అక్రమాస్తుల కేసుల్లో సుమారు రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు చారు సిన్హా వివరించారు. అలాగే, 157 ట్రాప్ కేసుల్లో నిందితుల నుంచి మొత్తం రూ. 57.17 లక్షల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నామని, అందులో రూ. 35.89 లక్షలను ఫిర్యాదుదారులకు తిరిగి అందజేశామని పేర్కొన్నారు. కేసుల దర్యాప్తు అనంతరం, నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, 115 కేసుల్లో అనుమతులు లభించాయని, వాటిలో చార్జిషీట్లు దాఖలు చేశామని చెప్పారు.కేసుల నమోదుతో పాటు నివారణ చర్యలపై కూడా ఏసీబీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా అవినీతి ఆరోపణలపై 26 సాధారణ విచారణలు (రెగ్యులర్ ఎంక్వైరీలు) జరిపింది. అలాగే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆర్టీఏ చెక్‌పోస్టులు, సంక్షేమ హాస్టళ్లు వంటి 54 కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.సిబ్బంది నైపుణ్యాన్ని పెంచేందుకు ఈ ఏడాది ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు డీజీ తెలిపారు. 73 మంది అధికారులకు నిందితుల ప్రొఫైల్స్ తయారుచేయడం, నిఘా పద్ధతులు, బినామీ లావాదేవీల (నిషేధ) చట్టం, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు, డిజిటల్ ఆధారాల సేకరణ, ట్రాప్ మరియు అక్రమాస్తుల కేసుల చట్టపరమైన అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు.అవినీతిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 3 నుంచి 9 వరకు 'అవినీతి నిరోధక వారోత్సవాలు' నిర్వహించామని చారు సిన్హా తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల ప్రాంతాల ప్రజలు కూడా సులభంగా, సురక్షితంగా, మధ్యవర్తులు లేకుండా ఫిర్యాదు చేసేందుకు వీలుగా 'క్యూఆర్ కోడ్' ఆధారిత ఫిర్యాదుల వ్యవస్థను ప్రారంభించారు. కరపత్రాలు, పోస్టర్ల పంపిణీతో పాటు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రజలు అవినీతికి సంబంధించిన సమాచారాన్ని టోల్-ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా అందించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ స్పష్టం చేసింది.

# దంచికొట్టిన సర్ఫరాజ్ ఖాన్.. 14 సిక్సర్లతో వీరవిహారం

- విజయ్ హజారే ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ 157 పరుగుల భారీ ఇన్నింగ్స్
- 56 బంతుల్లోనే సెంచరీ.. తుఫాన్ ఇన్నింగ్స్‌లో 14 సిక్సర్లు, 9 ఫోర్లు
- తమ్ముడు ముషీర్ ఖాన్‌తో కలిసి కీలక భాగస్వామ్యం
- బౌలింగ్‌లో నిరాశపరిచిన అర్జున్ టెండూల్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవాళీ క్రికెట్ టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 2025 సంవత్సరం చివరి రోజైన నేడు గోవా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించాడు. కేవలం బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడుతూ 75 బంతుల్లోనే 157 పరుగుల భారీ వ్యక్తిగత స్కోరు సాధించాడు. ముందుగా బ్యాటింగ్ చేపట్టిన ముంబై జట్టులో.. యశస్వి జైస్వాల్ (46) ఔటైన తర్వాత నాలుగో స్థానంలో సర్ఫరాజ్ క్రీజులోకి వచ్చాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సర్ఫరాజ్ కేవలం 56 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత మరింత వేగంగా ఆడుతూ 150 పరుగుల మార్కును దాటాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్సర్లు, 9 ఫోర్లు ఉండటం విశేషం. తమ్ముడు ముషీర్ ఖాన్‌తో కలిసి 10 ఓవర్లలోనే 93 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 209.33 స్ట్రైక్ రేట్‌తో సర్ఫరాజ్ చేసిన బ్యాటింగ్ విన్యాసంతో ముంబై జట్టు నిర్ణీత ఓవర్లలో 444 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.

**ముంబైపై అర్జున్ టెండూల్కర్ విఫలం**

మరోవైపు గోవా తరపున ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ తన సొంత జట్టు ముంబైపై ఆడిన తొలి మ్యాచ్‌లో నిరాశపరిచాడు. బౌలింగ్‌లో దారుణంగా విఫలమైన అర్జున్.. 7 ఓవర్లు వేసి వికెట్లేమీ తీయకుండా 62 పరుగులు సమర్పించుకున్నాడు.

# రష్యా ఆటగాడి చేతిలో ఓటమిపాలైన డి.గుకేశ్



**హైదరాబాద్ పెన్ పవర్:** చదరంగంలో మరో సంచలనం నమోదైంది. దోహా వేదికగా జరుగుతున్న ఫిడే వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్–2025లో భారత యువ గ్రాండ్‌మాస్టర్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి.గుకేశ్‌కు ఊహించని షాక్ తగిలింది. కేవలం 12 ఏళ్ల వయసున్న రష్యా యువ సంచలనం సెర్గీ స్లోకిన్ చేతిలో గుకేశ్ ఓటమి పాలవ్వడం క్రీడాకారులను విస్మయానికి గురిచేసింది. మూడో రౌండ్‌లో జరిగిన ఈ ఉత్కంఠ పోరులో చివరి నిమిషంలో చేసిన ఒకే ఒక్క తప్పిదం అతని కొంపముంచింది. నల్ల పావులతో ఆడుతున్న గుకేశ్‌కు గేమ్ 70వ ఎత్తు వద్ద తీవ్రమైన సమయ ఒత్తిడి ఏర్పడింది. చేతిలో కేవలం 8 సెకన్ల సమయం మాత్రమే ఉంది. ఈ దశలో ప్రత్యర్థి స్లోకిన్ డ్రా చేసుకునే ఉద్దేశంతో రూక్ ఎక్స్ఛేంజ్ (ఏనుగుల మార్పిడి) ఆఫర్ చేశాడు. సాధారణంగా అది డ్రా అయ్యే గేమ్.

కానీ, దూకుడుగా ఆడుతూ ఎప్పుడూ గెలుపునే కోరుకునే గుకేశ్, ఆ డ్రా ఆఫర్‌ను తిరస్కరించి తన రూక్‌ను 'ట4' కి జరిపాడు. గెలుపు కోసం గుకేశ్ చేసిన ఈ సాహసం బెడిసికొట్టింది. ఆ తర్వాతి కొద్ది ఎత్తుల్లోనే గుకేశ్ తన బిషప్‌ను, చివరి పాన్‌ను కోల్పోవాల్సి వచ్చింది. పరిస్థితి పూర్తిగా చేజారిపోవడంతో మరో పది ఎత్తుల్లోనే గుకేశ్ తన ఓటమిని అంగీకరించాడు.

# టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ నియామకంపై మాజీ ఇంగ్లండ్ స్పిన్నర్ మోంటీ పనేసర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. భారత జట్టు బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతం కావాలంటే యువీ వంటి అనుభవం ఉన్న ఆటగాడు జట్టుతో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒత్తిడి సమయాల్లో పరుగుల వరద పారించడంలో యువరాజ్ సింగ్ దిట్ట అని, అతని మార్గదర్శకత్వం జట్టుకు ఎంతో అవసరమని పనేసర్ స్పష్టం చేశారు. టెస్టులు మరియు వన్డే ఫార్మాట్లలో భారత జట్టుకు యువరాజ్ సింగ్ సరైన ఎంపిక అని పనేసర్ బలంగా నమ్ముతున్నారు. గంభీర్ ప్రధాన కోచ్‌గా ఉన్న ప్రస్తుత తరుణంలో, యువరాజ్ కూడా బ్యాటింగ్ కోచ్‌గా చేరితే ఆ కాంబినేషన్ అద్భుతంగా ఉంటుందని ఆయన విశ్లేషించారు. మైదానంలో దూకుడుగా ఉంటూనే, వికెట్ల పతనాన్ని ఎలా అడ్డుకోవాలో యువ ఆటగాళ్లకు నేర్పించడంలో యువీ శైలి ప్రత్యేకం అని ఈ సందర్భంగా పనేసర్ కొనియాడారు. యువరాజ్ సింగ్‌కు కోచింగ్‌లో ఇప్పటికే మంచి పట్టు ఉందని చెప్పడానికి శుభ్‌మన్ గిల్ మరియు అభిషేక్ శర్మలే నిదర్శనమని పనేసర్ గుర్తు చేశారు. ఈ ఇద్దరు యువ బ్యాటర్లు యువీ పర్యవేక్షణలో రాటుదేలి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని, వారి బ్యాటింగ్ టెక్నిక్ మెరుగుపడటంలో సింగ్ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. యువ ఆటగాళ్ల మానసిక స్థితిని అర్థం చేసుకుని వారిని సరైన బాటలో నడిపించే సామర్థ్యం యువరాజ్ సొంతమని ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం టీమ్ ఇండియా కోచింగ్ సిబ్బందిలో మార్పుల గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. విదేశీ పర్యటనల్లో భారత బ్యాటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించడానికి యువరాజ్ వంటి దిగ్గజం కోచింగ్ బాధ్యతలు చేపట్టాలని అభిమానులు కూడా కోరుకుంటున్నారు. పనేసర్ చేసిన ఈ సూచనను బీసీసీఐ పరిగణనలోకి తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది, ఒకవేళ ఇది నిజమైతే భారత క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలవుతుంది.

# గ్లోబల్ స్టార్ ఆ రేంజ్ సౌండ్ చెయ్యాల్సిందే!



మీనాక్షి చౌదరి చీరకు మృదువైన సొబగులు తెస్తుంది



రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన –ఆర్ఆర్ఆం– మూవీతో రామ్ చరణ్ పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరడం, గ్లోబల్ స్టార్‌గా మారడం తెలిసిందే. ఈ మూవీతో భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న చరణ్ ఆ తరువాత దాన్ని కాపాడుకోవడంలో విఫలం అవుతున్నాడనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. కారణం శంకర్‌తో చేసిన పాన్ ఇండియా మూవీ–గేమ్ ఛేంజర్– బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలవడమే. అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అందులో సగాన్ని కూడా రాబట్టలేక తీవ్ర నిరాశకు గురి చేసింది. –ఆర్ఆర్ఆర్– వంటి పాన్ ఇండియా హిట్ తరువాత అదే స్థాయి హిట్‌ని సొంతం చేసుకోవాలని ప్రయత్నించిన చరణ్‌కు –గేమ్ ఛేంజర్– ఓ నైట్‌మేర్‌లా మారి షాక్ ఇచ్చింది. మూడేళ్ల శ్రమ కూడా వృధాకావడంతో ఇప్పుడు చరణ్ తదుపరి ప్రాజెక్ట్‌ని చాలా తెలివిగా ప్లాన్ చేసుకున్నాడట. అదే –పెద్ది–ఉప్పెన–వంటి బ్లాక్ బస్టర్ మూవీతో తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న బుచ్చిబాబు దీనికి దర్శకుడు. క్రికెట్ గేమ్ చుట్టూ సాగే పీరియాడిక్ లవ్‌స్టోరీగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీతో ఎలాగైనా పాన్ ఇండియా లెవెల్లో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవాలని, –పెద్ది– విజయంతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని చరణ్ గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్, మీర్జాపూర్ నటుడు దివ్యేందు నటిస్తుండగా మరో ముఖ్య పాత్రలో బాలీవుడ్ నటుడు బోమన్ ఇరానీ నటిస్తున్నారు. ఇక అప్పలసూరి పాత్రలో జగపతిబాబు కనిపించబోతున్నారు. రీసెంట్‌గా విడుదల చేసిన ఆయన ఫస్ట్ లుక్ అందరిని షాక్‌కు గురి చేస్తోంది. గుర్తు పట్టలేని విధంగా జగపతిబాబు మేకోవర్ ఉండటంతో అంతా అవాక్కవుతున్నారు. ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన పెద్ది గ్లింప్స్, అందులో చెర్రీ బ్యాటింగ్ చేస్తూ తనదైన మేనరిజంతో ఆడిన షాట్, ఫస్ట్ సింగిల్ చికిరిలో రామ్‌చరణ్ వేసిన స్టెప్స్, రెహమాన్ సంగీతం నెట్టింట ట్రెండ్ అయి సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. 2026 మార్చి 27న పాన్ ఇండియా వైడ్‌గా భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీతో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన రేంజ్‌కు తగ్గట్టుగా సౌండ్ చేయాల్సిందేనని అంతా అంటున్నారు. కంటెంట్, క్యారెక్టర్ డిజైన్ చేసిన విధానం, రెహమాన్, రత్నవేలు, నవీన్ నూలి వంటి టాప్ నాచ్ టెక్నీషియన్స్‌తో చేస్తున్న %–%పెద్ది%–%తో ఈ సారి చరణ్ గట్టిగా సౌండ్ చేసి పాన్ ఇండియాకు మించి బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవాల్సిందేనని అంతా అంటున్నారు. ఫ్యాన్స్ కూడా ఇదే ఫీలవుతూ చరణ్ నుంచి బ్లాక్ బస్టర్ హిట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



దీపికా పిల్లి తన తాజా స్నాప్‌లలో స్వచ్ఛమైన సాంప్రదాయ మనోజ్ఞతను తీసుకువస్తుంది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965